పిల్లలూ, ఒక సారి గుజరాత్ లోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు కొందరు తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేని సమయం లో మాట్లాడుకుంటూ పల్లీలు తిన్నారు...తిని ఆ పల్లీల పొట్టును అక్కడే పడేసారు. ఉపాధ్యాయుడు వచ్చిన తరవాత పల్లీల పొట్టును చూసి ఎవరు ఆ పని చేసింది చెప్పమని అడిగాడు. ఎవరూ ఏమీ మాట్లాడ లేదు. ఆయనకు కోపము వచ్చేసింది. బెత్తం తీసుకుని మొత్తం విద్యార్థుల చేతులు చాపమని కొట్టడం మొదలెట్టాడు. కానీ ఒక విద్యార్థి వంతు వచ్చే తప్పటికి. . . ఆ పిల్లాడు ధైర్యంగా...అయ్యా ఆ పల్లీలు నేను తినలేదు...పొట్టు నేను చల్ల లేదు. అటువంటప్పుడు నన్ను ఎందుకు శిక్షిస్తారని అని అడిగాడు. ఉపాధ్యాయుడికి పట్టరాని కోపం వచ్చింది. బలవంతంగా బెత్తంతో చేతి మీద కొట్ట బోయాడు. ఆ పిల్లాడు ఎంతో ధైర్యంగా ఆ బెత్తాన్ని గాలి లోనే పట్టుకుని, నిర్భయంగా చెప్పాడు...నేను తప్పు చేయనప్పుడు శిక్ష వేయడం అధర్మం అని. ఆ బాలుడి ధైర్యానికి అచ్చెరువొందిన ఉపాధ్యాయుడు ఏమి అనలేక మౌనంగా వుండి పోయాడు. అంత చిన్న వయసులోనే ఉపాధ్యాయుడి తప్పును సహించలేక ధైర్యంగా నిలచిన ఆ బాలుడెవరో తెలుసా...స్వరాజ్యం నా జన్మ హక్కు అని ఎలుగెత్తి చాటిన బాలగంగాధర తిలక్



ఇలాంటి సంఘటనలు ఆనాడే కాదు. . . ఈ రోజుల్లోనూ వున్నాయి...ఉపాధ్యాయుల తీరు సరిగ్గా లేనప్పుడు సరి అయిన రీతిలో ఎదుర్కొన్న వారిలో చాలా మంది మహానుభావులున్నారు. దేశ నాయకుల కథలను తెలుసుకోండి... ఎంతో స్ఫూర్తి కలుగుతుంది.

పిల్లాలూ మీకందరికీ ప్రహ్లాదుని కథ తెలుసును కదా. . . చండా మార్కులు ఆచార్యులై హిరణ్యకశిపుడు ఆదేశం ప్రకారం ముక్కు పచ్చలరాని ప్రహ్లాదునికి విద్య గరిపే రీతి సరిగ్గా లేనప్పుడు...అతి చిన్న వాడైనా ప్రహ్లాదుడు వారికి ఏ విధంగా బుద్ధి చెప్పాడో తెలుసు కాదు.

ఆ మధ్య కాలంలో, డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం. . . కదిరి లో అనుకుంటాను. ఒక విద్యార్థి అడిగింది. స్వామి మీ రోల్ మోడల్ ఎవరు అని?

నేను చాలా సరదాగా చెప్పినా... సరి అయిన విధంగా సమాధానం చెప్పాను.

అమ్మాయి... పుట్టిన వెంటనే అమ్మ, పెరుగుతున్నప్పుడు నాన్న, చదువుతున్నప్పుడు పాఠం చెప్పిన గురువు, పెరిగి పెద్దవతున్న సమయంలో మంచి పనులు చేస్తున్న నాయకులు, యువకుడిగా ఎదుగుతున్న సమయంలో కేవలం నటనే కాక సమాజ సేవలో వున్న చిత్ర నటులు, మలి దశలో దేశ సేవ చేస్తున్న దేశ నాయకులు, చివరి దశలో సమాజంలో మార్పు కోసం శ్రమించే ఆధ్యాత్మిక వేత్తలు ఇలా ఎందరో వున్నారు. అందుకే ఎప్పటికప్పుడు నేను సరి అయిన జీవిత పాఠాలు మరియు గుణ పాఠాలు నేర్చుకో గలుగుతున్నాను.

ఆ మాటలు విని అందరూ చాలా ఉత్సాహంగా చప్పట్లు కొట్టేసారు. నా అభిప్రాయం ఏమిటి అంటే...జీవితములో ప్రతి దశలోనూ ఆదర్శ మూర్తులు వుండాలి అని.

# abhaya FOUNDATION

# Healthcare Update







## abhaya Vayu Pathra

In October, a Total of 16 patients have been advised Oxygen Management therapy under the consultation of Dr. P V Prabahakar Rao garu, with Oxygen Concentrator facilitated by "abhaya".

In the last one year, more than 100 patients made use of abhaya Vayuparhra.

K.Narayana M/80. AE COPD and Acute RF with Diabetes made use of O2 Machine at the center.

Further, Two concentrators are repaired .Can I give ,one to a poor patient only on rental of INR 3000/- per month.

**- Dr. R Thilak PG, Dept.of Pulmonology, MNR Medical College.**





## Monthly Medicines to Jagannatham & Manohar

Team Humanity...abhaya Volunteers keep sending monthly medicines to Jagannatham & Manohar, Dubbak, Medak Dist for them to survive from Musculor Distrophy disease. - **Team abhaya**

Namaste, Malashree's Surgery was delayed due to doctor's unavailability. Yesterday night it is completed successfully. Surgery timing was 8 pm to 1.27 am. She will be in ICU today and will be moved to ward tomorrow. Our heartfelt thanks to all the donors who came forward to support. Her husband and two children are indebted to you all throughout their life. It was like a rebirth for Mala. Thank you

ನಮಸ್ತೆ, ವೈದ್ಯರ ಅಲಭ್ಯತೆಯಿಂದ ಮಾಲಾಶ್ರೀ ಅವರ ಶಸ್ತ್ರಚಿಕಿತ್ಸೆ ವಿಳಂಬವಾಗಿತ್ತು. ನಿನ್ನೆ ರಾತ್ರಿ ಯಶಸ್ವಿಯಾಗಿ ಪೂರ್ಣಗೊಂಡಿದೆ. ಶಸ್ತ್ರಚಿಕಿತ್ಸೆಯ ಸಮಯ ರಾತ್ರಿ 8 ರಿಂದ 1.27 ರವರೆಗೆ. ಆಕೆ ಇಂದು ಐಸಿಯುನಲ್ಲಿರುತ್ತಾಳೆ ಮತ್ತು ನಾಳೆ ಸಾಮಾನ್ಯ ವಾರ್ಡ್‌ಗೆ ಸ್ಥಳಾಂತರಿಸಲಾಗುವುದು. ಸಹಾಯ ಮಾಡಲು ಮುಂದೆ ಬಂದ ಎಲ್ಲಾ ದಾನಿಗಳಿಗೆ ನಮ್ಮ ಹೃತ್ಪೂರ್ವಕ ಧನ್ಯವಾದಗಳು. ಅವರ ಪತಿ ಮತ್ತು ಇಬ್ಬರು ಮಕ್ಕಳು ತಮ್ಮ ಜೀವನದುದ್ದಕ್ಕೂ ನಿಮಗೆ ಋಣಿಯಾಗಿರುತ್ತಾರೆ. ಮಾಲಾಗೆ ತಮ್ಮಿಂದ ಮರುಜನ್ಮದಂತಾಯಿತು.ಧನ್ಯವಾದಗಳು

**- Bhushan Bharatiya, Bengaluru (7th Oct 2022)**



# abhaya FOUNDATION

## Enlightenment

## అనంతపురం జిల్లా వ్యవసాయ క్షేత్రము లో ఆశ్రమ వాసులతో ఖైదీల సంక్షేమ దినోత్సవం




అక్టోబర్ 2,2022, గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జైళ్ల శాఖఆధ్వర్యలో... ఖైదీల వ్యవసాయ క్షేత్రం, రెడ్డిపల్లి, వారు ఆహ్వానించిన గాంధీ జయంతి ఖైదీల సంక్షేమ దినోత్సవ జరిగింది. ఇందులో అభయ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ బాలాచంద్ర తో పాటుగా ప్రముఖులు శ్రీ జి.శ్రీనివాస్, గౌరవ జిల్లా ప్రథమ న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సలహా కేంద్రము కార్యదర్శి శ్రీ దీనబాబు, వ్యవసాయ క్షేత్రము పర్యవేక్షణ అధికారి శ్రీ చిన్నా రావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు ముఖ్యులు మాట్లాడుతూ జాతీయ శాంతి దినోత్సవం గురించి, సంక్షేమ దినోత్సవము గురించి మాట్లాడినారు.

ప్రపంచంలో తప్పులు చేయని వ్యక్తి అంటూ ఉండరు అని ,ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారు, కానీ చేసిన తప్పుని తిరిగి పశ్చాత్తాపంతో సరిదిద్దుకోవటం వల్ల పరివర్తన చెందుతారు అని చెప్పటం జరిగింది. శ్రీ బాలచంద్ర మాట్లాడుతూ ఖైదీలకు శిక్ష కాదు, అందించ వలసింది శిక్షణ అని, ప్రతి వ్యక్తి తన తప్పు తెలుసుకుని సరిదిద్దుకున్న రోజు పరివర్తన చెందుతాడు అని తన యొక్క ఉపన్యాసాన్ని తెలుపుతూ తన వాక్చాతుర్యం తో అక్కడున్న ఖైదీలతో ఎంతో ఉత్సాహాన్ని నింపటం జరిగింది. అలాగే ఈ యొక్క ప్రత్యేక దినోత్సవం సందర్భంగా అక్కడున్న ఖైదీలకు మిఠాయిలు అందించారు. **- Team abhaya**



The Founder was asked to tell the essentials of social work by MSW Graduates from Palamuru University during their short stay with him at abhaya CCL Campus, Ananrapuram. He lovingly and instantly said 26 Alphabests in English connecting each alphabet to a beutiful lesson. Here it goes for benefiting larger community.

| Letter | Lesson |
|---|---|
| A | Always Be Careful<br>Always Be Cheerful<br>Always Be Courageous<br>Always Be Caring |
| B | Being<br>Blossoming<br>Best |
| C | Communication<br>Confidence<br>Career<br>Community<br>Country |
| D | Duty<br>Discipline<br>Devotion<br>Discrimination<br>Determination |
| E | Education<br>Empowerment<br>Environment<br>Enlightenment |
| F | Follow the Master<br>Face the Devil<br>Finish the Game<br>Fight to the End |
| G | Guide<br>Guardian<br>God |
| H | HEART<br>H- Health<br>E - Empowerment<br>A -Awareness<br>R -Rural development<br>T - Transformation |
| I | Individual<br>Institution |
| J | JOY<br>( Jesus 1st,<br>others next,<br>you last) |
| K | Knowledge<br>is power. |
| L | Love<br>Loyal<br>Leadership |
| M | Money<br>Men<br>Material<br>Machinery<br>Mindset |
| N | Never shy<br>Never give up<br>Never regret |
| O | Organization<br>Opportunity<br>Optimism |
| P | Place<br>Power<br>Position |
| Q | Always be<br>quick<br>in Action |
| R | Righteousness<br>is the only<br>way for Success |
| S | Start the day with love<br>Spend the Day with love<br>Serve the day with love |
| T | Time waste<br>is life<br>waste |
| U | Unity<br>Uniqueness<br>Universality |
| V | Values |
| W | Work<br>Worship<br>Wisdom |
| X | Excelling |
| Y | Youth<br>You Think like<br>Hanuman |
| Z | Work with ZEAL |

# abhaya FOUNDATION

## Happy Birthday - HH Sri Chinna Jeeyar Swamiji

Jai Srimannarayana!

Bowing before HH Sri Chinna Jeeyar Swamiji on HIS 66th Thiru Nakshathram Celebrations at Allampally.

Expressing my heartfelt gratitude at HIS divine feet for the opportunity given to share my love for him on Birthday stage at his divine presence on 26th Oct 2022, Allampally Gurukukulam, Adilabad, TS.

I am a poor person...don't have any thing to offer on HIS birthday...knowing this HE granted me such a chance. I felt indebted to all the 3 Jeeyar Swamiji's for their care and love towards me and abhaya.

Below is what I instantly wrote while waiting to have HIS darshan at Jeeyar Gurukulam...offering again at your divine feet with prayers and sharing the same with all abhayans.

ఓ నేస్తమా...ప్రియమైన బంధమా
ప్రేమకు రూపమా... మా అందరి దైవమా

నీతోనే గడపాలని
నీ మాటలే వినాలని
నీ సేవలే చేయాలని
నీ రూపమే తలవాలని

సేవ కలిపినదీ బంధము
సాయమిచ్చిన సంబంధము
హాయినిచ్చిన అనుబంధము
చేపట్టి నన్ను నడిపిన పైనము
జన్మము చేసినావు సార్థకము
జన్మదినమున తలుస్తున్నాము
అభయాంజలి ఘటిస్తున్నాము

స్వామి తిరు నక్షత్ర మహోత్సవానికి
అదిలాబాద్ కు అందమొచ్చింది
అల్లంపల్లికి తీపి బెల్లమొచ్చింది
అడవి తల్లి కేమో ఆనందమయింది
అందరికి జీయర్ దర్శనమయ్యింది

నిన్న మొన్నటి దాకా వర్షమొచ్చింది
ఇప్పుడేమో భక్తి పారవశ్యమొచ్చింది
నిన్నటి రోజు గ్రహముల గ్రహణమన్నారు











నేడేమో యతిరాజు అనుగ్రహమిచ్చారు

ప్రకృతి పచ్చటి పితాంబరమయింది
వనము వచ్చి పెచ్చటి వేదికయింది
గిరులేమో భక్తితో గొడుగులు పట్టినాయి
ఫలములు సఫలుములై చేతులకందినాయి

ఆకాశమే పందిరిగా మారి పోయింది
భువనమేమో వారికి భవనమయింది
వరుణ వాయువులు కరుణ చూపాయి
అగ్ని దేవుడు వెచ్చటి దుప్పటి కప్పినాడు

అడవి మార్గమంతా భక్తులు నిండినారు
జీయర్ కు జై జై ధ్వనులు చేసినారు
కొంగ్రొత్త రంగుల బట్టలందరు కట్టినారు
కేరింతలతో స్వామిని చూడ వచ్చినారు

జీయర్ గురుకులానికి జీయర్లు వచ్చారు
జీవితమును ఇచ్చే దారి మనకు చుపినారు
జీవము తెచ్చే పనులన్నింటినీ చేసినారు
జీయరు స్వామికి అందరు శరణు వేడినారు

జై శ్రీమ్న్నారాయణ.

**Seeking HIS divine guidance and blessings.- Balachandra**

# abhaya FOUNDATION

# Remembering Sri Sathya Sai Baba

## స్వామి చేతనతో బ్రతుకుదామా!

పనిపాటు లందే బ్రతుకంతా తెల్లారే,
ఇదియే జీవితమని ఎంచినారా...
మూడు పూటల భుజియించి తృప్తిగా
ఇదియే జీవితమని ఎంచినారా....
అలసట తీరగా హాయిగా నిదురించి...
ఇదియే జీవితమని ఎంచినరా
కాలంబు తీరక కబురులెన్నియో చెప్పి
ఇదియే జీవితమని ఎంచినార...
కాదూ...
జీవిత రహస్య మెరుగుటులకు
ఇందు కోసమే దేవుడీజన్మ ఇచ్చినాడు
తెలివి తేటలు కలిగి తెలిసికొనక
కాలమంతయు ఊరక గడుపనేల
మనుషులై ఇకపైనను బ్రతకరయ్యా!



స్వామి వారు ఇలా బహిరంగ సభలో తమ దివ్యోపన్యాసము మొదలు పెట్టినప్పుడు మనసు చలించి పోయింది. ఎంత ఆవేదన వారి మాటలలో ధ్వనిస్తుందో తలచుకుంటే ఇప్పుడు కూడా కన్నీళ్లు వచ్చేస్తాయి.

కేవలం స్వామి వారి ఉపన్యాసాలలో మాత్రమే కాదు, వారి భావనలలో, మాటలలో, చేతలలో, కార్యములలో మనలను చైతన్య పరచాలన్న వేదన మరియు తపన ప్రస్ఫుటంగా కనిపిస్తుంటాయి. వారి జీవితమునే సందేశము గా మార్చి మన జీవితాలను సార్థకం చేయాలని 85 వసంతాలు మనతో పాటుగా...మన లాగానే...మన మధ్య లోనే జీవించారు.

మానవ రూపములో వచ్చిన మాధవుడు మన స్వామి. అట్టి బంగారు స్వామి 97వ జయంతి దివ్యోత్సవమును మనము జరుపుకుంటున్నాము. అందరి హృదయాలలో నివసించి నడిపించు నడయాడిన దేవుడు శ్రీ సత్య సాయి ప్రభువుకు లక్ష వందనాలు అర్పిద్దాం...లక్షముతో కూడిన జీవితాలని ప్రసాదించమని అర్థిద్దాం.

ఇతరుల ప్రేమ పొందడం సులువే సుమా...
తోటి వారి ఇబ్బందికి కారణమవ్వద్దెప్పుడు...
మనలను మనము చూసుకునేది ఆనందం...
మరొకరినలా చూసుకోవడం ఎంతో గగనం!

మనకై తపించే...మన కోసం ఏమైనా చేసే
మన శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే
మనలని సదా కంటికి రెప్పలా చూసే స్వామిని
ఎప్పుడూ వదలవద్దు... ఎన్నడూ విడువవద్దు

వారిని కలత పెట్టక, వారి కళ్ళ తడి రానీయక...
క్షోభ కలిగించక...మనసు గాయ పరచక
నిండైన మనసుతో మధురముగా ప్రేమించుదాం
ధీటైన పటిమతో సాటిలేని సేవలు చేసుకుందాం
అవియే వారికి మనమిచ్చే మధుర జ్ఞాపకాలు

ఇలా వ్రాస్తున్నప్పుడు. . . నాకు ఒక సంఘటన జ్ఞాపకం వచ్చింది. భాగ్యనగర భక్తుల పర్తి యాత్ర కోసమై మేమంతా 3రోజుల పాటు ప్రశాంతి నిలయం లో స్వామి సన్నిధిలో చేరిన సందర్భము అది ( ఆగస్ట్ 2 0 1 0 ). స్వామి వారి దివ్య సమక్షంలో మేము శ్రీ సత్య సాయి సంగీత ఝరిని ప్రవహింప చేసినాము. ఆ తరవాత స్వామి వారు ఎంతో ప్రీతి వాత్సల్యములతో పిలచి, అందరికీ బట్టలు పెట్టినారు. ఇది పర్తి యాత్రలు చేసే అందరికీ జ్ఞాపకం ఉండే విషయం. కానీ నాకు మాత్రం ఆ రోజు, సుమారు 6 దశాబ్దములుగా స్వామి వారి శైలి కళ్ళ ముందు చక్రములా తిరిగింది. స్వామి ఎవరినైనా అనుగ్రహించారు అంటే... పూర్వం నేను చూసింది, నాకు గర్తుంది ఏమిటి అంటే...వారే స్వయముగా కొన్ని బట్టలు పట్టుకుని వచ్చే వారు. . . భక్తుల వరుసలలో చురుకుగా నడుస్తూ అశీర్వదిస్తు బట్టలు ఇచ్చే వారు.



ఆ తరవాత కాలములో తాను ముందు తిరుగుతుంటే, వెనక స్వామి పరిచారకులు బట్టలు, స్వామి వారికి అందించే వాళ్ళు. స్వామి వారు వాటిని తీసుకుని పంచే వాళ్ళు. మరి కొద్ది కాలానికి స్వామి వారు వేదిక మీద కూర్చుంటే, స్వామి పిల్లలు... బట్టలు స్వామి వారి కి అందిస్తే వారు మనకు ఇచ్చే వారు. ఇక చివరి దశలో స్వామి వారు వేదిక మీద కూర్చుని వుంటే, ప్రక్కనే వున్న బాయ్స్ నిదానంగా బట్టలు తీసి, స్వామి వారి కరకమలముల మీదుగా కదిలించి భక్తులకు ఇచ్చే దృశ్యం.

ఈ దశలను అన్నీ చూసిన నేను, ఆ రోజు అలా బట్టలు స్వామి వారి చేతుల మీదుగా తీసుకుంటుంటే, కళ్ళ నిండా అశ్రువులు రాలాయి. అయ్యో! స్వామి... మీ శరీరం మార్పు కు గురి అవుతుంది, కానీ మీ దివ్య కార్యమునకు మార్పు లేదు! శరీరం సహకరించక పోయినా సరే...లక్షల మంది భక్తులకు ఆనందం పంచాలనే మీ తపనను చూసినప్పుడు మేమంతా నిజంగా సిగ్గు పడాలి అనుకున్నా.

అశ్రునయనాల తోటి, స్వామి వారి చేతుల మీదుగా పిల్లలు ఇచ్చిన బట్టలు అందుకుంటూ...స్వామి మోముకు దగ్గరగా జరిగి, స్వామి...మీరిలా ఇక్కడ కూర్చుని చెప్పండి స్వామీ, చాలు. మేమంతా అన్ని సేవలు చేస్తామని చెప్పాను. స్వామి అలా తల ఎత్తి నన్ను చూస్తూ...తన ఎడమ చేతిని కాస్త పైకెత్తి అభయం ఇచ్చారు. అదే స్వామి తో మాట్లాడిన చివరి మాట అవుతుందని నేను అనుకోలేదు. కానీ ఆ మాటలు మాత్రము నా జీవితానికి దిశా నిర్దేశం చేసిన తారక మంత్రములుగా మారి పోయినాయి. చచ్చే దాకా అవియె నాకు దిశా నిర్దేశాలు చేస్తుంటాయి.

ఇక ప్రస్తుతము లో కూడా ప్రశాంతి నిలయంలో ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటున్నాము. స్వామి వారి దివ్య సన్నిధిలో, సంగీత సాహిత్య నృత్య నాటకాదులు ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించుకుంటున్నాము. కానీ మన చర్మ చక్షువులకు అక్కడ స్వామి కనిపించరు. అయినా సరే, స్వామి వారి ఆశీర్వాదములు, ప్రసాదములు, బహుమతులు మరియు బట్టలు మనకు అందుతూనే ఉన్నాయి. స్వామి వారి పిల్లలు. . స్వామి చేసి, చూపి, ఆదేశించి, ఆచరింప చేసి - చేయించిన మార్గములో వారసత్వం అందుకుని సాయి ప్రేమను పంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత అద్భుత మయిన పాఠం వుందో గమనించారా?

ఇదంతా ఇక్కడ తెలుపుతున్నప్పుడు ఒక సాయి పూర్వ విద్యార్థి తో మాట్లాడే అవకాశం వచ్చింది. శ్రీవాణి మాస పత్రిక పుట్టు పండుగ ప్రత్యేక సంచిక కోసమై వ్రాస్తున్న ఈ వ్యాసం గురించి తనతో చెప్పాను. . . తను ఒక అద్భుత మయిన విషయం పంచుకున్నాడు. అది ఏదో స్వామి వారే పూనుకుని మరీ నా ఆలోచనలకు పూర్ణత ప్రసాదించినట్టు... తద్వారా శ్రీవాణి పాఠకులను ఆశీర్వదించినట్టు. . . సాయి భక్తులకు సందేశం ఇచ్చినట్లు అనిపించింది. నాకు అతను చెప్పిన విషయం ఇక్కడ తెలియ జేస్తున్నాను.

పూర్వము పూర్ణ చంద్ర సెషన్స్ లో విశ్వ విద్యాలయ విద్యార్థులను తరగతుల వారీగా, స్వామి వారు పిలచి మధ్యాహ్నం సమయములో, ఎంతో దయతో సమయం గడిపే వారు. అలా ఒక రోజు ఏకాంత సమయ సంభాషణలో...ఒక విద్యార్థి ఎంతో భక్తి తో స్వామిని అడిగాడు. స్వామి, మీరు మాతో మాట్లాడటం లేదు...మాకు భాధగా వుంది అని. అప్పుడు స్వామి వారు ఎంతో ప్రేమతో దయతో చెప్పారట. బంగారు గురు శిష్య సంభంధ అనుబంధాలు నాలుగు మాధ్యమాల ద్వారా సాగుతుంటాయి అంటూ ఉపనిషద్ వాక్యములు (వైఖరి, పశ్యంతి, మధ్యమ, పరా) వివరించారు. మొదటి దశలో గురువు స్వయంగా బోధిస్తాడు (వైఖరి). అది విని తరిస్తారు శిష్యులు. రెండవ దశలో గురువు కేవలం కను చూపులతోటి దిశా నిర్దేశం చేస్తారు ( పశ్యంతి) తప్పక శిష్యులు ఆ దృష్టిలో ఉన్న అదేశములు గ్రహించి నడుచు కుంటారు. మూడవ దశలో గురువు మాటలు చూపులు రెండూ అవనతము చేసి కూర్చుంటాడు (మధ్యమ) ...అప్పుడు గురువు యొక్క ఆలోచనను మనసు ద్వారా గ్రహిస్తారు శిష్యులు. ఇక నాలగవ దశలో శిష్యుల ముందు గురువే వుండరు (పరా). అప్పుడు శిష్యులు గురువు యొక్క ఆదర్శాలను అందిపుచ్చుకుని వారు చూపిన మార్గములో పయనించడం మొదలెడతారు. అదియే గురువు నిజమైన భోధన అని గుర్తించాలి. బంగారు మీరు నా మాటలను మాత్రమే కాదు నా చూపులను, ఆలోచనలను, చైతన్యమును గుర్తించి వర్తిస్తే ఇక ఎన్నడూ అట్టి భాధలు కలుగవు



నిజానికి, పైన చెప్పిన విషయాలు ఒక సారి కాదు పది సార్లు మనము ఆలోచించి అక్షరాలలో ఉన్న సత్యాన్ని గ్రహిస్తే... మన కర్తవ్యం బోధ పడినట్లే. స్వామి వారి ఆదర్శాలను మన జీవితములో ఆచరించి నిరూపించడమే ఈ రోజు అందరం చేయాల్సింది. అప్పుడు మాత్రమే మనము మొదటి మూడు దశలను దాటి స్వామి నిజమైన వారసత్వం సాధించినట్లు.

మనము అందరము స్వామి వారి 9 7 వ జయంతిని జరుపుకుంటున్నాము కదా... మరి స్వామికి ఎట్టి బహుమతి అర్పించు కుందాము. నిజానికి స్వామి వారే చాలా సార్లు చెప్పినారు కదా...ఉన్న ఒక మతితోనే ఇన్ని కష్టాలు పడుతున్నారు... ఇక బహు మతులు వుంటే ఏమవుతుంది అని. ఏక మతితో జీవించడమే నిజమైన అర్పణము అని తెలుసు కోవాలి. ఏకేశ్వరోపాసన...ఏకోత్తర లక్షము... ఏకైక సాధన...ఇవే కదా మనము చేయాల్సింది.

స్వామి వారి షష్ఠి పూర్తి సందర్భముగా విశ్వ వ్యాప్తముగా జరిగిన విశేష సేవలలో భాగముగా, సాయి సంస్థ పెద్దలు, Dr నలబాల అంజనయ్య గారు అందించిన ప్రతిజ్ఞను మనము ఒక సారి గుర్తు చేసుకుందామా?

"హే షిరిడిష పర్తీశ్వరా...శ్రీ సత్యసాయి ప్రభు! తాము అపార కృపతో దివిన అవతరించి చేపట్టిన దివ్యోద్యమములో సమర్ధవంతమైన పనిముట్లుగా ఉపయోగపడునట్లు మమ్ము అనుగ్రహింపుము. అందుకు తగిన శక్తిసామర్ధ్యములు... ఓర్పు నేర్పు చిత్తశుద్ధి... ఏకాగ్రత... ఆధ్యాత్మిక చింతన... అనుభవైక జ్ఞానము మాకు ప్రసాదింపుము. మా తలంపులు వాక్కులు క్రియలు తోటి సోదరీ సోదరులను ఆధ్యాత్మిక చింతనాసక్తులుగా, సాయి ఉద్యమాసక్తులుగా చేయునట్లు... మీకు ప్రియమైన పద్ధతి లో మేము జీవించునట్లు మమ్మనుగ్రహింపుము. జై సాయిరాం!"

సాయి సంస్థల భజన కార్యక్రమములలో విధిగా చాలా సంవత్సరాలు మనం ఈ ప్రతిజ్ఞ చేసుకునే వాళ్ళం గుర్తుంది కదూ. నిజానికి ప్రతి ఒక్కరమూ నిత్య జీవితములో మననం చేసి ఆచరించాల్సిన భావనలు ఈ ప్రతిజ్ఞ లో వున్నాయి. ఇప్పుడు ఈ భావనలు మరింత అవసరం. భావనలే కాదు...అచరణము ఇంకెంతో అవస్యము.

నిజానికి, ఈ ప్రతిజ్ఞ ను మనం, మనన నిధి ధ్యాస ధ్యాన సాధన గా చేయగలిగితే ప్రశాంతి పతాకములు కేవలం సాయి మందిరాల మీద కాదు...ప్రతి భక్తుని హృదయ మందిరాల మీద ఆవిష్కరించ బడతాయి. సాయి భక్తులు మరియు సంస్థల పెద్దలు ఈ సాధనతో జీవిస్తే వారి దేహములు ఇక కదిలే సాయి రథములుగ మారి పోతాయి. ఇక అప్పుడు రథము, రథికుడు, సారథి, ప్రయాణం మరి గమ్యము అంతా సాయి మయము అవుతుంది.

సాయి కార్యములో మనము భాగస్వాములుగా జీవిస్తున్నాము అంటే అది మన సౌభాగ్యము అని చెప్పాలి. ఇక సాయి అవతారమునకు సమ కాలీనులుగా బ్రతికి... స్వామి వారి దివ్య దర్శన, స్పర్శన, సంభాషణ, పాద నమస్కార, ప్రసాద, సందేశ భాగ్యములు పొందిన వాళ్ల జన్మము చరితార్ధం అయిందన్నట్లే. స్వామి గురించి వినడమే గానీ, ప్రత్యక్షంగా చూడని కోట్ల మందికి మనమే స్వామి మార్గమును పరిచయం చేయాలి కదా.

ఇప్పుడు చెప్పండి... మనము స్వామికి అర్పించు కోవాల్సినది ఏమిటి?

స్వామి చింతనలో బ్రతకడం...
స్వామి చేతనలో జీవించడం...
స్వామి కార్యములో పాల్గొనడం...
స్వామి సాధన లో సార్ధకమవడం...
స్వామి మార్గములో నడవడం...
స్వామిని హృదిలో ప్రతిష్టించడం...

ఇలా ప్రతిదీ స్వామి కోసమై చేసినప్పుడు మనము ఎక్కడున్నా...ఏమి చేస్తున్నా...ఎలా వున్నా...మన చుట్టూ వున్నోళ్లకు స్వామిని అలవోకగా పరిచయం చేస్తూనే వుంటాము. అది అశిధారా వ్రతము గా మారిపోతుంది. ఎదుటి వారికి మన భావనలలో మాటలలో చేతలలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా తప్పక సాక్షాత్కరిస్తారు. అలా స్వామి చేతనతో బ్రతుకుదామా? ? ? బ్రతుకు పండిద్దామా???

**సాయిరాం, ప్రేమతో... బాలచంద్ర**










## ఆగాగు...ఆలోచించు... ఆచరించు!



నాల్క జారక ముందే నాలు సార్లు ఆలోచించు
పని మొదలెట్టక ముందే పది సార్లు యోచించు
కాలు బయటెట్టక ముందే కాసింత ఆలోచించు
స్నేహం చేసే ముందే గుణగణాలు తలచుకో
పెళ్లి ముందే అటు వాళ్ళ పూర్వాపరాలు తెలుసుకో
లోని మాట అనే ముందే పర్యవసానం చూడాలి
వాదించే ముందు, అవసరమా అని ఆలోచించు
ప్రచారం చేసే ముందు ఆచరించావా అని చూడు

ఏదేమైనా ధర్మాధర్మ విచక్షణతో సాగిపోవాలి
చేసేది మంచి అయితే ఇక దేవుడు తోడుంటాడు
పనులకు ఫలితము ప్రశాంత జీవనం సుమా
పరమార్థం ఇదియే పరికించి యోచించినప్పుడు

లోన శాంతి... బయట క్రాంతిని
నింపుకున్న అమ్మవారి లాగా
లోపల వెన్నెల చంద్రుడి లా!
బయట రామచంద్రుడిలా !
బాల లో చంద్రుడై వచ్చావు
పూర్ణ చంద్రుడి శోభ తెచ్చావు
చూపు తోటి పని చేస్తావు
మాటకు పదును పెడతావు
చేతకు పరుగు పెట్టిస్తావు

పద విన్యాసమిక ప్రవాహమే
సరస్వతీ దేవి నాట్య మాడేను
పదముల కూర్పు పదుగిరికి ఓదార్పు
దశ తప్పినోళ్లకు అయ్యెను దిశ
అభయ మిస్తావు ఆనందముగా
జయము మీ జీవితం జగద్విత్తము
ఆత్మ స్వరూపులైన మీకు
విజయదశమి శుభాకాంక్షలు



**నాగరాజు గురూజీ**
**అనంతపురం**

స్వామీ, మీ యొక్క అద్భుతమైన ప్రసంగం, ఛలోక్తులు అందరినీ మైమరిపింప జేశాయి. మీ నిబద్ధత, కార్యదక్షతలకు జేజేలు. మీ వెంట నడవాలని ఉంది. వ్యక్తిగతంగా నా కాంట్రిబ్యూషన్ ఏంటో మీకు త్వరలో తెలియజేస్తాను. నాకు సేవ చేయడం చాలా ఇష్టం. కానీ ఆర్థిక స్తోమత లేదు. పిల్లలు, బాధ్యతల చక్రంలో బంధీని. ఒక వృద్ధాశ్రమం మీరు ప్లాన్ చేస్తే అందులో నేను ఫ్రీ సర్వీస్ ఇస్తూ ప్రతి నెల Rs. 5,000/- డొనేట్ చేస్తా. నేటి యాంత్రిక జీవనంలో, పటాపంచలైపోయిన కుటుంబ వ్యవస్థలో ముసలివారు జీవిత చరమాంకంలో దారుణమైన



మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. నన్ను క్షమించండి. మీరు ఎంత చేసినా ప్రభుత్వ పాఠశాలలు బాగుపడవు. కాబట్టి మీ దృష్టి ఒక్కసారి వృద్ధుల వైపు సారించండి. మీరు పెద్దవారు, ఇలా మెసేజ్ చేసే సాహసం చేసినందుకు తప్పైతే క్షమించండి. - **దత్తాత్రేయ, ఉపాధ్యాయుడు, హైదరాబాద్**



హ్యాపీ బర్త్ డే...హ్యాపీ మ్యారేజ్ డే...
హ్యాపీ మారీడ్ లైఫ్...హ్యాపీ టైమ్స్...
బంధం అంటే...ప్రత్యేక దినాలు కాదు
శుభాకాంక్షలు చెప్పి మర్చి పోవడం కాదు
విందు వినోదాల్లో తోడుకోసం కానే కాదు

కష్టము సుఖముల్లో...కలతలలో...కలిమిలో
జీవన గమనంలో నేనున్నానని ఇచ్చే భరోసా
సంతోషంలో ఆనవాలు, కలవరంలో ఓదార్పు
నీవు స్మృతిలో మధురమై మతిలో పదిలమై
హృదయంలో పొంగే దరహాసమై మెరవాలి

అయినవాడైనా తోబుట్టువైనా బంధువైనా హితుడివైనా
అప్పుడు నీ స్థానం దేదీప్యమైన జ్యోతిలా వెలుగుతుంది
బంధం అనుబంధం ఒకటితోనొకటి పెనవేసుకొని శోభిస్తుంది
నీ నీవంటే..కుటుంబం, స్నేహితులు, బంధువులు
కుటుంబం అంటే నీ చుట్టూ వున్నోళ్ళందరూ..

బాధ్యతలు, సంతోషాలు, పండుగ పబ్బాలలో
పాలు పంచుకునే పెన్నిధి గా నీవుండాలి
అప్పుడే ఆనందము సంతృప్తి అర్థం పరమార్థం
జీవితములో సదా ఆవిష్కరించ బడతాయి
జీవము జీతము జీవనము సుఖమయమవుతాయి

# abhaya FOUNDATION

## abhaya SoulDears




*I wish to contribute 5000 INR per month as long as I can, but I want the same to be spent on Empowerment/ Education activities conducted at "abhaya Learning Center", Telecom Colony, Sec'bad, established by my brother Sri K Ranga Rao for making people to stand up for themselves.*

*- K Uday Krishna, Singapore*





**Ideas of IDEAL Persons always lives on...**










We feel very happy to have Preethika Reddy, D/o abhaya SoulDear Sri A Rajasekar Reddy, Advocate, Hyderabad joining as Monthly Donor. She is working as Quality control chemist with Seqens a pharmaceutical research company in Middlesbrough UK

www.abhayafoundation.org







అన్న చెల్లెళ్ళ అనురాగమెంతో మధురం
అన్నింటా ఒకరితో ఒకరుండటం కుదరదు
అయినా సరే ఒకరి కోసమొకరు నిలుస్తారు
అందమైన భంధమిది అరుదైన చిత్రమిది

నీకు తోడు నీడగా నిలిచే సామర్థ్యం లేదేమో
నీ బాగోగులు చూసుకునే సౌలభ్యం రాదేమో
నీవు చల్లగా వుండాలని ప్రార్థించే మనసున్నది
నీ పిలుపుకు పలికేలా నిలిచే శక్తి వున్నది

నువ్వు స్వామి ప్రసాదించిన రక్షా కవచము
నీతో గడిపిన ప్రతి క్షణము దేవుని వీక్షణము
నీ మమత తో మా అమ్మను తలపిస్తావు
నీకు సదా సాయీశ్వరుని కరుణ అందనీ చెల్లి

మీ ఇంట ప్రేమతో నాకిచ్చిన బిక్ష మీకు రక్ష
వాత్సల్యము తో వడ్డించింది వందరెట్లు అవని
దయ కల్గిన హృదయములో దేవుడే వుండని
మన బంధము దిన దిన ప్రవర్ధమానమవనీ

చెల్లెళ్ళు ఎప్పుడైనా ప్రేమతో లాలించు వాళ్ళే
అన్న దమ్ముల మీద మీకున్న మమకారం గూర్చి
చెప్పే స్థాయి ఎవరికైనా వుందా ఈ లోకములో
నేనెంత వాడినమ్మా...చేయిత్తి మ్రొక్కటమే చేస్తా















Your way of teaching is unique , your teachings are very use full to students to learn life skills ,engaging students without getting bored and make the students to learn joy fully, every word you deliver is new everytime, even I enjoy your class, so much of inspiration, enthusiasm, energy is there in you, I always get astonished and admire your way of delivering speech, you are really a Saraswathi puthra, thank you Swamiji for making us better people through your speech. - **Dr Badroon, Anantapuram**






47. ఆ.వె॥ చిన్న నవ్వే చాలు సిరులను పొందేవు।
కదనమేల రక్త కాంక్ష ఏల ॥
కంటి చూపే చాలు కలికి లోబడుటకు ।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

భావం : చిరునవ్వుతోనే ఎదుటివాని మన్నను పొందగలము ఆ మన్ననే మనలను సంపన్నులను చేయుమార్గము చూపుతుంది. కను చూపుతోనే ప్రేమ పరస్పరము ఆకర్షింపజేస్తుంది. కత్తి యుద్ధాలతో చివరికి శవాలు మిగలుతాయి, శథిలాలు దక్కుతాయి.



# Important for abhaya Donors

**As per the new amendments in FCRA act, abhaya has opened a new current account at SBI, New Delhi branch for Foreign Contributions.**

All **Indian Donations** must be through **Axis Bank / State Bank of India**

**Please do not deposit / transfer Indian Donations in / to State Bank, FCRA Account**

Quote Name, Nationality, Phone, Address, E-Mail & PAN while sending contributions

TM abhaya
**FOUNDATION**
6-3-609/140/1
Anand Nagar
Kahirathabad
Hyderabad -04




**Foreign Donors**

| | State Bank of India | AXIS BANK | AXIS BANK | AXIS BANK | State Bank of India (Foreign Donors) |
|---|---|---|---|---|---|
| Beneficiary : | abhaya FOUNDATION | abhaya FOUNDATION (General) | abhaya FOUNDATION (Corpus) | abhaya Home of Happiness | abhaya FOUNDATION FCRA Account |
| Account No : | 33292038898 | 910010042902046 | 920010070298534 | 912010024839320 | 40101299440 |
| MICR Code : | 500002074 | 500211002 | 500211002 | 500211002 | Swift Code: SBININBB104 |
| IFS Code : | SBIN0004155 | UTIB0000008 | UTIB0000008 | UTIB0000008 | SBIN0000691 |
| Bank : | State Bank of India | AXIS Bank Ltd | AXIS Bank Ltd | AXIS Bank Ltd | State Bank of India |
| Address : | Plot No. 1272<br>Road No. 63A<br>SPL PBB, Jubilee Hills<br>Hyderabad | 6-3-879/9/B, 1Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | FCRA Cell, SBI<br>New Delhi Main Brach,<br>II Sansad Marg<br>New Delhi - 110001 |